RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి





భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి



ఆన్‌లైన్ బెట్టింగ్ ఇక నేరమే.. గేమింగ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం!


నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :332 | బుధవారం 20 ఆగష్టు 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## కేంద్రం యూరియా రాజకీయం !



# యూరియా కష్టాలు

## యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

## పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన



**న్యూఢిల్లీ: ,మనసాక్షి:** తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు- ఆవరణలో ఆందోళనకు దిగారు

తెలంగాణకు

మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు- ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.




## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత

ప్రాజెక్టులడ సందర్శనకు పర్యాటకులు రాక

## ఇండియా కూటమి పోటీ అభ్యర్థి



ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బిజసుదర్శన్ రెడ్డి

ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు



## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి

బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

# తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి.

## ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్: ,మనసాక్షి:** దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి



### హైకోర్టులో కేసీఆర్ పిటిషన్

**హైదబాద్:,మనసాక్షి:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 14.03.2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందు కొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే.



## నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు



## కలచివేస్తున్న వరుస ఘటనలు

### నగరంలో శాంతిభద్రతలపై కెటిఆర్ ఆందోళన

**హైదరాబాద్,మనసాక్షి::** హైదరాబాద్ లో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు- చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు. పగటిపూట నగరంలోని జ్యువెలరీ షాపులో గన్‌పాయింట్ దోపిడీ జరగడం, కూకట్‌పల్లిలో 12 ఏండ్ల బాలికను దారుణంగా హత్య చేయడం ప్రజలలో భయాందోళనలు కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా భద్రతకు ముప్పు పొంచి ఉందని.. శాంతిభద్రతలపై ప్రభుత్వం కనీస దృష్టి సారించడం లేదంటూ మండిపడ్డారు. సమర్థవంతమైన తెలంగాణ పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకువాడుకోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు భద్రత కావాలి కానీ భయం కాదన్నారు.

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి



హైదరాబాద్‌తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# నగరంలో వరుస విద్యుత్ ప్రమాదాలు

**హైదరాబాద్‌లో మరో దుర్ఘటన**

**వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్**

**హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం**



హైదరాబాద్: హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ -టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఊరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఊరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఊరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది.

ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

**కరెంట్ స్తంభాలకు వేలాడుతున్న కేబుళ్ల తొలగింపు**

హైదరాబాద్:నగరంలో రెండు రోజుల వ్యవధిలో వరస విద్యుత్ ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ శాఖ అప్రమత్తం అయ్యింది. రామంతపూర్, పాతబస్తీలోని బండ్లగూడలో విద్యుత్ ప్రమాదాల

కారణంగా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల ప్రకారం.. మంగళవారం పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు కరెంటు స్తంభాలకు ఏర్పాటు-చేసిన కేబుల్ వైర్లను, సెటప్ బాక్స్ లను తొలగించారు. వీటితోపాటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తున్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా కరెంటు- స్తంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగిస్తున్నామని డిఇ లింగయ్య గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో ఎడిఇ విజయ్ కుమార్ రెడ్డి, ఎఇ హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రసింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు-ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు-ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు-వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు-చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇండియా కూటమి పోటీ అభ్యర్థి



న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఇక నేరమే.. గేమింగ్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం!



దిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో పెచ్చరిల్లుతున్నాయి. ఈ యాప్స్‌కు బానిసలై కొందరు అప్పుల ఊబిలో చిక్కుకోగా.. మరికొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయినప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

క్యాబినెట్ కీలక నిర్ణయాలు

రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం

రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్

# భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి



భద్రాచలం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది.

మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు-వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

# కేంద్రం యూరియా రాజకీయం !




యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.

యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# పాత పెన్షన్ విధానం ముద్దు..కొత్త విధానం వద్దు

**వేములపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**




పాత పెన్షన్ విధానం ముద్దు కొత్త పెన్షన్ విధానం వద్దు అని పిఆర్టియు మండల అధ్యక్షులు వంగాల ప్రభాకర్ రెడ్డి మండల కేంద్రంలో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ సి పి ఎస్ అంతం–పీఆర్టీయూ పంతం పీఆర్టీయూ వేములపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా వంగల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీం స్థానంలో సెప్టెంబర్1,2004 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అప్పటి నుండి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు సీపీఎస్ రద్దు కోరుతూ అనేక విధాలుగా నిరసనలు చేపట్టాయని తెలిపారు.ఈ విషయంపై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనివార్య పరిస్థితుల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు పోరుబాట పట్టాల్సి వచ్చిందన్నారు. అందులో భాగంగా సీపీఎస్ అంతం– పీఆర్టీయూ పంతం అనే నినాదంతో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పీఆర్టీయూ టీజి మహా ధర్నా కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్నమని, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ముఖ్యంగా సీపీఎస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహా ధర్నాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు రమేష్, పి ఆర్ టి యు మండల శాఖ నాతాల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, పిఆర్టియు బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుకు శ్రమ లేకుండా చేసేందుకే అధునాతన ప్యాడి క్లీనర్స్

## మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు 19,మన సాక్షి:**



రైతులకు శ్రమ లేకుండా చెత్త చెదారం తాలు తీసివేసి ధాన్యం పరిశుభ్రం చేసేలా అధునాతన ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ల ను ఐకేపీ కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో రైతులు, అధికారుల సమక్షంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్ ల పనితీరును డెమో ద్వారా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అధునాతన ప్యాడి క్లీనర్స్ ఏర్పాటు చేసేటప్పుడు చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలో 116 ఐకెపి సెంటర్లకు ప్రస్తుతం 300 ప్యాడి క్లీనర్స్ పాతవి ఉన్నాయని వాటికి తోడుగా అధునాతన ప్యాడి క్లీనర్స్ ను 60 తెస్తున్నట్లు తెలిపారు. పాత ప్యాడే క్లీనర్లను కూడా 60 వేల ఖర్చుతో అధునాతనంగా మార్చే అవకాశం ఉందని ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు తేమ లేకుండా తీసుకొచ్చిన ఈ మిషన్ల ద్వారా శుభ్రం చేసి రైతుకు మంచి ధర అందించడం జరుగుతుందన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతు ప్రయోజనాల కోసం అందజేస్తున్న ప్యాడి క్లీనర్స్ ఏర్పాటులో మార్కెట్ కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఆయన వెంట డి.ఎస్.ఓ మోహన్ బాబు, డి ఎం ఓ సంతోష్, మార్కెట్ సెక్రటరీ ఫసియొద్దిన్, యుడిసి ఖాసిం, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు బోనాల రవీందర్, కక్కిరెని చంద్రశేఖర్ మార్కెట్ డైరెక్టర్లు ఆర్తి కేశవులు, పచ్చిపాల వెంకన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారిగా ముత్యం రాజు

**కోదాడ,ఆగస్టు 19,మన సాక్షి:**



కోదాడ క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారిగా రంగు ముత్యంరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని కోదాడ,అనంతగిరి, చిలకూరు మండలలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితిలను పోదెందుకు సంప్రదించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటల సాగు, పూల తోటల సాగు, తుంపర, బిందు సేద్యం పరికరాలకు రాయుతిలు అందజేస్తున్నామన్నారు. మామిడి తోటలు సాగు చేసే రైతులు పాత తోటల పునరుద్దరణ పథకంలో భాగంగా కొమ్మ కత్తిరింపులకు ప్రభుత్వం ద్వారా ఎకరానికి 9600/– రూపాయలను రాయితీగా అందజేస్తున్నమన్నారు. మామిడి తోటలో కొమ్మ కత్తిరింపులు చేసే రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఉద్యాన పంటల సాగుకు సూచనలు, సలహాలు,రాయితి కోసం ఆయా మండలాల రైతులు 8639087839 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులకు నేర్చుకోవాలన్న తపన ఉండాలి

**మదనపల్లి, ఆగస్టు 19, మన సాక్షి:**



మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీకి ప్రముఖ భారతీయ నవలా రచయిత, స్క్రీన్ రైటర్,దర్శకుడుయండమూరి వీరేంద్రనాథ్ సందర్శించి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే నేర్చుకోవడంలో కసి తపన ఉండాలన్నారు. స్పీకింగ్ స్కిల్స్ నేర్చుకోవాలన్నారు. అవకాశం వచ్చినప్పుడు ప్రతి విద్యార్థి వేదికను ఉపయోగించుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరికి అంతర్నిర్మిత శక్తి ఉంటుంది,దానిని ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు గోల్ నిర్దేశించుకుని ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు నవ్వుతూ ఉండాలని, మన జీవితాన్ని నవ్వుతూనే పూల బాట వేసుకోవాలని అన్నారు. నల్లగా ఉన్నాను పొట్టిగా ఉన్నాను జుట్టు లేదు వాడు అందంగా ఉన్నాడు నేను లేను ఇలాంటివి వదిలేసి ఆ కాంప్లెక్సిటీని పాజిటివ్ గా మార్చుకోవాలన్నారు. ఎన్ని ఆపరేషన్స్ చేయించుకున్న ఐష్వర్యరాయ్ కాలేవ ని అలా కావాలంటే అదృష్టం ఉండాలని, మదర్ థెరిసా కావాలంటే ఇవి ఏవి అవసరం లేదు మంచి మనసు ఉంటే చాలన్నారు. కష్టపడకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, వైస్ చాన్సులర్ డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రోమోర్ తనిఖీ

**అర్వపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి పెద్దింటి గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ భాష పాక శ్రీకాంత్, మండల సబ్ ఇన్స్పెక్టర్ ఈట సైదులు తో కలిసి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు.రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు యూరియా డి ఏ పి పురుగుమందులు అన్నీ కూడా అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. మండలంలో రెండు ప్రాథమిక సహకార సొసైటీలు గ్రోమోర్, తోపాటు రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియాను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. స్టాక్ రిజిస్టర్ లను రైతుల వివరాలను పరిశీలించారు.గోదాంలో ఉన్న యూరియా డిఏపి బస్తాలను పరిశీలించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం



**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతం ను దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీదేవి చిత్రపటమును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి మంగళ వారం కావడం తో మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ దేవి వ్రతాన్ని వీక్షించారు. తదుపరి ఒకరికి నొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మడ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ భక్తులు పులిగిల్ల మంగ,యామ ఉమారాణి,ఓరుగంటి కనక రత్నం, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి ఏసీ బహూకరణ

**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంకు సూర్యాపేట కు చెందిన నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కంపెనీ నిర్వాహకులు వై.ఎల్. ఎన్.గౌడ్ మంగళవారం ఏ.సి. బహుకరించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ఏసీ ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఎంతో పురాతనమైన ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన వాటిలో కొంతమేర దానధర్మాలు చేయాలని తెలిపారు. ఏసీ బహుకరించిన వై ఎల్ ఎన్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంది రక్షకులు దరూరి రామానుజ చార్యులు, ధరూరి శ్రీధరాచార్యులు మాజీ కౌన్సిలర్లు కక్కిరేనిశ్రీనివాస్, గండు రమేష్, బాలుగౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ విగ్రహాలు తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**



ఎత్తయిన గణేష్ విగ్రహం పెడుతున్నాము అనే ఉత్సాహం విషాదం కావద్దు అని, అశ్రద్ధగా ఉండకూడదని ఎత్తైన గణేష్ విగ్రహాలను వాహనాలలో తరలించే సమయంలో కరెంటు తీగలు గమనిస్తూ వెళ్ళాలి అని తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఎత్తయిన గణేష్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంటు తీగలు తగిలి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎవ్వరూ ప్రమాదాల బారిన పడవద్దని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎత్తైన విగ్రహాలు తరలించే విషయాన్ని స్థానిక పోలీసులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేయాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సమన్వయంగా ఉండాలని అతి విషయాలకు వెళ్లొద్దు అని,గొడవలు పెట్టుకోవద్దు అని కోరారు.

# మాజీ మంత్రితో శబరిమలైకు వెళ్లిన జడ్పిటిసి



**రామసముద్రం,ఆగస్టు 19,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి రామసముద్రం జడ్పీటీసీ సిహెచ్ రామచంద్రారెడ్డి శబరిమలైకు మంగళవారం బయలుదేరారు. జడ్పీటీసీ రామచంద్రా రెడ్డి స్థానిక దేవాలయంలో భక్తి శ్రద్దలతో ఇరుముడి కట్టు శబరిమలైకు బయలుదేరారు.అలాగే పత్రిక విలేకరి శివారెడ్డి ఇరుముడి కట్టుకుని ప్రత్యేక వాహనంలో శబరి మలైకు బయలుదేరారు.

# దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిదే లక్ష్యం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,ఆగస్టు 19,మన సాక్షి:**



దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో 50.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. అనంతరం దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు తెలిపారు. గ్రామాల్లో ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం విభిన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది అన్నారు. సీసీ రోడ్ల మరియు డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామన్న ఆయన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనమని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## ఎమ్మెల్యే సామెల్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**శాలిగౌరారం,ఆగస్టు 19,మన సాక్షి:**



సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండలంలోని వల్లాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల రైతుల సంక్షేమం దేయంగా పనిచేస్తుందని,ఆరు గ్యారెంటీగా అమలు చేయడం, రైతుల కు ఒకే దాప రుణమాఫీ చేయడం ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంని రుజువైందన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి బీసీల అభ్యున్నత కోసం పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ విస్మరించిందని. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం శ్రమిస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. వల్లాల గ్రామంలో నూతనంగా జిల్లా పరిషత్ పాఠశాలను నిర్మించడానికి కృషి చేస్తామన్నారు.1948 సంవత్సరంలో రజాకార్ల చేతులో అమరులైన పదిమంది విద్యార్థుల అమరల స్మారక స్థూప ఆవిష్కరణ త్వరలో మంత్రి,పిసిసి అధ్యక్షులు వారి సమక్షంలో ఆవిష్కరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమరం రెడ్డి, పొల్లాల మాజీ సర్పంచ్ ఎస్.కె ఇంతియాజ్, మాజీ ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ ఎస్.కె భూపతి అంజయ్య, నాయకులు చింత ధనుంజయ, తీర్పార్ మల్లయ్య, మంగ దొడ్ల శ్రీనివాస్, పెరమండ నరేష్, వేముల గోపి,బోడ అరుణ్,గద్దల ముత్తయ్య, ఇంద్రకంటి యాదయ్య,కడారి అంజయ్య, బంటు బీరప్ప, జమ్మూ అశోక్, నిమ్మల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,ఆగస్టు 19,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ పేటలోని శ్రీచంద్రశేఖర ఆలయంలో కొలువైన శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యం స్వామివారికి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని హరోం హర, హరోహర నామస్మరణలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి స్వామివార్లను భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రతి విద్యార్థిని ఆర్.బి.ఎస్.కే డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**




ప్రతి విద్యార్థినికి ఆర్.బి.ఎస్.కే డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. కలెక్టరెట్ సమావేశ మందిరంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా బాలిక చైతన్యం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలకు విద్య,మానసిక స్థితి,ఆరోగ్యం,పోషణ పై కేజీబీవీ,ఎస్ సి, ఎస్టీ,బీసీ,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, వెల్ఫేర్ హాస్టల్స్ లకి సంబంధించిన టీచర్లకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలిక చైతన్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రతివారం ఒకరోజు ఒక శాఖ అధికారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.పోలీస్ వారిచే భద్రతా, సైబర్ సెక్యూరిటీ వైద్య ఆరోగ్యశాఖ వారిచే వ్యక్తిగత పరిశుభ్రత, విద్యాశాఖ వారిచే కెరియర్ గైడెన్స్,మహిళా శిశు సంక్షేమ శాఖ వారిచే పిల్లలకి చట్టాలపై,పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రతి పాఠశాలలో గర్ల్, చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పాఠశాలలో బాలిక చైతన్యం కార్యక్రమానికి ఒక టీచర్ ని నోడల్ అధికారిగా నియమిస్తూ బాలికలకు కుటుంబ సభ్యుల లాగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆత్మవిశ్వాసం పెంపొందించి మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు.ఇంటర్ తర్వాత నీట్,ఐఐటి, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థినిలను సిద్ధం చేయాలని వాటి కొరకు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి సైకాలజిస్ట్ డాక్టర్ రిషికేష్ గిరి ప్రసాద్, యూనిసెఫ్ సీనియర్ మేనేజర్ డేవిడ్ రాజ్ టీచర్లకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిసిడిఒ పూలమ్మ, సిడిపిఓ కిరణ్మయి, మహిళా శిశు సంక్షేమ అధికారులు రవి, చైతన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి




**అర్వపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**

వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వినాయక నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. డీజేలు పెట్టవద్దని ఆసిల్లత నృత్యాలు చేయొద్దని అన్నారు.విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి విద్యుత్ కలెక్షన్ తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు ప్రక్కగా విగ్రహాలు నిలిపాలని తెలిపారు. రాత్రులు మైకులు బంద్ చేయాలని ఏ వర్గం వారికి కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.నిమజ్జనం పగటిపుటనే చేసుకోవాలని అర్ధరాత్రి వరకు ఉంచకూడదని తెలిపారు.ఎలాంటి అబద్ధపు ప్రచారాలను వాట్సప్ పుకార్లను నమ్మొద్దని ఏమైనా అనుమానాలు ఉంటే మండల అధికారులకు ఫోన్ చేసి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాషాపాక శ్రీకాంత్, ఎస్సై ఈట సైదులు, విద్యుత్ శాఖ అధికారి వాసా శ్రీకాంత్, ఎంపీడీవో తిరునగరు గోపి, పాల్గొన్నారు. నిర్వాహకుల సమావేశం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి వినాయక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**గుర్రంపోడు, ఆగస్టు 19,మన సాక్షి:**



ముల్కలపల్లి గ్రామంలో రెండో విడతలోనైనా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ మండలి దీప రాములు అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన మా ప్రభుత్వం అని చెప్పుకుంటూ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు రెండో విడతలో వచ్చే ఇండ్లను తన సొంతానికి పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడని,ప్రభుత్వ పథకాల లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. పేదరికం రేఖకుదిగువ ఉన్న కుటుంబాలకు, వితంతులకు, ఒంటరి మహిళలకు వికలాంగులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని,మండల ఎంపిడివో,గ్రామ కార్యదర్శి అర్హులైన లబ్దిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# మండల ఎఫ్ఎల్ఎంటిఎల్ఎం మేళా



**దేవరకొండ,ఆగష్టు 19,మన సాక్షి:**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవరకొండ మండల ఎఫ్ఎల్ఎంటిఎల్ఎం మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుంది అని అన్నారు. ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యేను ఉపాధ్యాయుల బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఉపాద్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 1186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**



సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ అధ్యక్షతన 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ హాజరై ఫోటోగ్రఫీ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యమత్యంగా ఉండాలని అసోసియేషన్ సంఘటితంగా ముందుకు పోవాలని ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సమస్య వచ్చినా సంఘం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అర్హులైన ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ లోన్స్ అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లు ఇవ్వాలని కోరారు.రాత్రనకా పగలనకా ఫోటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లకు స్పెషల్ డ్రైవ్ గా ఫోటోగ్రఫీ కుటుంబాలకి ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాసర బాధ రోడ్డులో అపూర్వ బాదిరుల స్కూల్లో పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదనాచారి, సీనియర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మల్లికార్జున్, సిద్ది శ్రీకాంత్, సాయి రెడ్డి, కొచ్చర్ల రవి,నజీర్ పాషా, దాసరి దుర్గారావు, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, రాము, పాషా మిక్సింగ్, జానీ, వెలుగు శ్రీనివాస్, ఓంకార్ రెడ్డి, రెడ్డి మిక్సింగ్ , మధు మీడియా, గంగరాజు, ఉపేందర్, నాగార్జున, సురేష్,భరత్, మధు, ప్రభు, మోహన్ , సంపత్,అశోక్, నరేష్ , రాము, రాజు ,వీరబాబు రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ గ్రేడ్- 4 పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినందుకుగాను సూర్యాపేట జిల్లా ,పాలకీడు మండలం, జాన్ పహాడ్ గ్రేడ్- 4 గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేస్తూ జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్య గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని , రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసి విధులపట్ల నిర్లక్ష్యం వహించినందుకుగాను,జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. క్రమశిక్షణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు వెంకయ్య సస్పెన్షన్ లో కొనసాగుతారని, సస్పెన్షన్ సమయంలో ఎట్టి పరిస్థితులలో జాన్ పహాడ్ ను వదిలి వెళ్ళకూడదని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.కాగా జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. అంజయ్య మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేస్తున్నట్లు వివిధ దినపత్రికలలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ద్వారా సమగ్ర విచారణ కు కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు డబ్బులు డిమాండ్ చేసినా, లంచం తీసుకున్నా, నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి వారిని విధుల నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళ

**నడిగూడెం,ఆగష్టు 19,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల లెవెల్ ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేళ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, జి. పద్మావతి,సెలక్షన్ కమిటీ కోఆర్డినేటర్ గా ఉన్నారు.వారికి సహకారంగా సీఆర్పీలు నందిగామ రామారావు గురుస్వామి గోవర్ధన్ ఉన్నారు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలు ఈ మేళాలు సద్వినియోగం చేసుకొని పాఠశాలలో విద్యార్థులకు బోధన సామాగ్రితో పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు చల్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి పద్మావతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో బోధన సామాగ్రి లో కాస్ట్ మెటీరియల్ తో తయారు చేసుకుని విద్యార్థులకు అర్థమయ్యేటట్లుగా బోధన చేస్తే త్వరగా వారికి అర్థమవుతుంది ఆ విధంగా చేయగలరు అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, ఓంకరయ్య నర్సిరెడ్డి వెంకన్న శ్రీధర్ రెడ్డి బుర్రి శ్రీనివాస్,నాగేశ్వర్ రావు, కరుణ, చంద్రకళ, జ్యోతి, రవీందర్, సునీత ,రాజ్యలక్ష్మి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ,ఆగష్టు 19,మన సాక్షి :**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెండ్లిపాకల కెనాల్ లో ముంపునకు గురవుతున్న రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పెండ్లిపాకల కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలా , ఇరిగేషన్ ఈ ఈ నెహ్రూ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**సూర్యాపేట,ఆగస్టు 19, మన సాక్షి:**



ఉస్మానియా యూనివర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ అందుకున్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ సీనియర్ హెడ్ డాక్టర్ చెన్నప్ప నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేట్ హాస్పిటల్ లో మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్.. ఆసుపత్రిలో జరుగుతున్న పరిపాలన వ్యవహారాలేకాదు.. వాస్తవ పరిస్థితులపై పరిశోధనకు గాను ప్రతిష్టాత్మకం ఓయూ గౌరవ డాక్టరేట్ దక్కింది. డాక్టరేట్ పట్టాను ఠాగూర్ ఆడిటోరియంలో యూనివర్సిటీ చాన్సలర్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యఅతిథిగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ , ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డాక్టరేట్ పొందడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట,ఆగస్టు 19,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం టి యు జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు, పోలీసు తూటాలకు భయపడకుండా రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా ఉద్యమంలో పాల్గొన్నామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని లేని పక్షంలో మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్, క్రిస్టఫర్, బి, లావణ్య, వైస్ ప్రెసిడెంట్ లు అంజలి కుమారి, హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి, సలహాదారులు శంకర్ రావు, తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లారా, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జటంగి సౌనయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగుజ్జు రామచంద్రయ్య, టియు జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనే విజయ, ఖమ్మం పాటి లక్ష్మమ్మ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక జిల్లా అధ్యక్షురాలు తండు దేవిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల ఉమా, పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శి సుజాత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, దుబ్బ రమేష్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మినారాయణ, తన్నీరు వాసుదేవ్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, అబ్దుల్ కరీం, మాదా శ్రీనివాసరావు, ఓగిరాల సుజి, రాములన్న, జి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ తహశీల్దార్ కు సన్మానం

**నడిగూడెం, ఆగష్టు 19,మన సాక్షి:**



జిల్లా ఉత్తమ తహశీల్దారుగా అవార్డు స్వీకరించిన సరితను బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోల్లం శ్రీనివాస్,తంగేళ్ల లింగయ్య, షేక్ జలీల్, మహమ్మద్ రఫీ,డాక్టర్ సైదులు,గంటెపంగు సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ,ఆగస్టు 19 ,మన సాక్షి:**



మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు. ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు,మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా? రక్తం నమూనాలు తీసుకున్నారా? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .

వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ లు , వార్డ్ ఆఫీసర్స్, లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మ హత్య

**రామసముద్రం,ఆగస్టు 19,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంచొక్కాండ్ల పల్లి పంచాయతీ కనగాని గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (45) భార్య కాపురానికి రాలేదని మనస్థాపం చెంది సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యంకోసం మదనపల్లెలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుని బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## సబ్ కలెక్టర్ ను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు



**కంగ్టి, ఆగస్టు 19, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిని ఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు సన్మానించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కమాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. అంగన్వాడి పిల్లలను అంగన్వాడీ సెంటర్లో ఆడుతూ పాడుతూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణకుమారి,నిర్మల, విద్యావతి, పుణ్యవతి, రాధా, సంగీత, జ్యోతి, విద్యావతి, రుక్మిణి, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి,సతీష్, రాము, ఆశోక్, తదితరులు ఉన్నారు.

## అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకే ఉల్లాస్ ఎంఈవో రహీమొద్దీన్



**కంగ్టి, ఆగస్టు 19, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమంపై ఉపాధ్యాయులకు, వీఎఓలకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రహీమొద్దీన్ మాట్లాడుతూ... గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి తిరిగి పాఠశాలలో చేర్పించాలని, ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**నడిగూడెం,ఆగష్టు 19,మన సాక్షి:**



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పరిసరాలను,తరగతి గదులను, వంటశాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశీలభంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, ఆహార భద్రతపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ వాణి,ఎంపీఓ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి ఉమరాణి,నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎయన్ఎం సుజాత, ఆశాలు సైదమ్మ,సునిత, హైమావతి,స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## వినాయకి దేవి విగ్రహ ఆవిష్కరణ వైభవం

**నల్లగొండ ,ఆగస్టు 19 ,మన సాక్షి:**



భక్తి శ్రద్ధల మధ్య, పండుగ ఉత్సాహంతో త్రిశూల్ సేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకి దేవి విగ్రహాన్ని సావర్కర్ నగరంలో ఆవిష్కరించారు. బాణాసంచా కాంతులు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలతో ఆ సాయంత్రం ఉత్సవ వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేడుకలకు శోభాయమానంగా నిలిచారు.కమిటీ సభ్యులు క్రాంతి, మిత్ర, కార్తీక్, సాయి తేజ, దేవేందర్, రవితేజ, గోపీ, శివ ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. రంగురంగుల అలంకరణలతో, సాంప్రదాయ వేషధారణతో వెలిగిన విగ్రహం భక్తులకు, సందర్శకులకు ఆకర్షణగా నిలిచింది.

## ఆరెగూడం వాసికి ఓయు డాక్టరేట్.. గ్రామస్తులు హర్షం



**గుర్రంపోడు, ఆగస్టు 19,మన సాక్షి:**

నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన పులకరం విష్ణు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాడు.అంజయ్య -అంజమ్మ దంపతుల కుమారుడైన విష్ణుకి ప్రొఫెసర్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జియోలాజికల్, జియోఫిజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఎవాల్యుయేట్ గ్రౌండ్ వాటర్ ప్రాస్పెక్ట్స్ ఇన్ అండ్ అరౌండ్ అవుటర్ రింగ్ రోడ్,గ్రేటర్ హైదరాబాద్, తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటి డెకరేట్ అవార్డును ప్రకటించింది.ఆయన విధ్యాభ్యాసం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్,డిగ్రీ పూర్తిచేసి ఎమ్మెస్సి మరియు పిహెచ్డి జియాలజి డిపార్ట్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసారు. భూగర్భశాస్త్రం,పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఆసక్తి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటి నుండి డాక్టరేట్ పట్టాను అందుకునేలా చేసిందని ఆయన అన్నారు.అదేవిధంగా స్వతహాగా 'జియో జల్ జీవన్' అనే సంస్థను అతను స్థాపించాడు.ఈ సంస్థ ద్వార వాటర్ షెడ్ లక్షణాలు, నీటి నిర్వాహణ ప్రణాళికలు, భూగర్భజల స్థాయిలను పెంచడానికి ఆదర్శవంతమైన రీచార్జ్ ప్రణాళికలు,బావులు లేదా బోరు బావులు తవ్వడానికి అనువైన ప్రదేశాలను సూచించడం అనేది ఈ సంస్థ ద్వారా చేస్తున్నట్లు ఆయన అన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన విష్ణును ప్రొఫెసర్లు, మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.

## రైతులకు నానో యూరియా ప్రయోజనాల పై అవగాహన

**కేతేపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



నానో యూరియా పై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాడకం వల్ల కలిగే లాభాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేతేపల్లి మండల వ్యవసాయాధికారి పురుషోత్తం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు.నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు అని అన్నారు. ఇది మొక్కలకు సరైయినా మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా)తో పోలిస్తే, నానో యూరియాకు అనేక లాభాలున్నాయి రైతులకు తెలిపారు. పంట దిగుబడి పెరుగుదల: నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల, మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయని, దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుందని,సాంప్రదాయ యూరియాలో దాదాపు 30-50 శాతం నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుందని తెలిపారు. నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుందని, ఎందుకంటే ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా శోషించబడుతుందని, తద్వారా తక్కువ యూరియాతోనే ఎక్కువ ప్రయోజనం పొంద వచ్చని అన్నారు. తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుందని, ఇది పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని అన్నారు.నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం అయినందున రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయని, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల పంటల నాణ్యత కూడా మెరుగుపడుతుందని అన్నారు. సాంప్రదాయ యూరియా బస్తా ధర రూ.266 కాగా, నానో యూరియా అరలీటర్ డబ్బా రూ.225 మాత్రమేనని, ఇది ఒక ఎకరానికి సరిపోతుందని వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందించే నానో యూరియా, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు

**అర్వపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



ఎరువుల దుకాణ యజమానులు యూరియాను దాచిపెట్టి ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ భాష పాక శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినంత యూరియాను సరఫరా చేస్తున్నారని అన్నారు. రైతులు అవసరం ఉన్నంతవరకే యూరియాను కొనుగోలు చేయాలని, కొంతమంది రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకుంటున్నారని అన్నారు. దుకాణ యజమానులు యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా అమ్మిన, యూరియాతోపాటు మిగతా ఎరువులు బలవంతంగా తీసుకోవాలని ఇబ్బంది పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పెద్దింటి గణేష్, ఎస్సై ఈట సైదులు, ఏ ఎస్ ఐ ను మేకల రాములు,రామకోటి, దుకాణ యజమానులు నల్ల రామచంద్రయ్య, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు

## అవసరమైన చోటనే యూరియాను ఇవ్వాలి



**నల్లగొండ,ఆగస్టు 19,మన సాక్షి:**

అవసరమైన చోటనే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని ,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు.ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు.యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**గరిడేపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం నిర్మిస్తున్న ఇందిర గృహాలను మండలానికి ఒక గ్రామం కాకుండా మండలంలోని అన్ని గ్రామాలకు ఇవ్వాలని,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ ని కోరారు.గరిడేపల్లి మండల కేంద్రంలో పర్యటిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్వి, నందలాల్ ను గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో కలిసి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం లేని నిరుపేదలు మండలంలో చాలామంది ఉన్నారని,వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే అవకాశం లేకుండా పోయిందని, ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం వెంటనే నివాస స్థలాలను కేటాయించి,ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.అనంతరం తహసిల్దార్ బండ కవిత వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోకల ఆంజనేయులు, షేక్ నభి సాహెబ్, పీర్ సాహెబ్, హిమాంబి, పేరంబి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

**గరిడేపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



విద్యార్థులు పదవ తరగతిలోనే భవిష్యత్ లో ఏమి అవ్వాలో నిర్ణయించుకొని ఆ దిశగా బాగా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకి సూచించారు.గరిడేపల్లి మండల కేంద్రం నందు ఉన్న జడ్పీ హెచ్ ఎస్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించి పదవ తరగతి విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ పాఠాలు చదివించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి భవిష్యత్ కి మొదటి అడుగు అని వార్షిక పరీక్షలకి 7 నెలలు మాత్రమే ఉందని శ్రద్ధ పెట్టి కష్టపడి చదవాలని సూచించారు.

విద్యార్థులు భావిభారత పౌరులని, దేశ భవిష్యత్ మీ మీదనే ఆధారపడి ఉందని,సమాజంలో గొప్ప స్థానం పొందాలంటే అది చదువు ద్వారానే సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి పాఠశాలకు పంపుతున్నారని మీరు బాధ్యతగా కష్టపడి మీ కోరికలు సహకారమయ్యేలా చదివి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.

ఇప్పుడు కష్టపడితేనే భవిష్యత్తు అంతా సంతోషంగా జీవించవచ్చని ఇప్పుడున్న సాంకేతిక యుగంలో బాగా కష్టపడి చదివితేనే అవకాశాలు అందుబుచ్చుకోవచ్చని సూచించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి నప్పుడు విద్యార్థులు యొక్క మార్కులపై అభిప్రాయాలను తెలియజేసి ప్రతిరోజు ఇంటి వద్ద చదివేలా చూడాలని తెలిపారు.

భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన భూ భారతి అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ భారతి అర్జీల పరిష్కారం పై తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి అర్జీలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆర్జీని రికార్డుల ప్రకారం తనిఖీ చేసి ఎందుకు ఆమోదిస్తున్నారు ఎందుకు రతిరస్కరణ చేస్తున్నారో తప్పనిసరిగా సూచించాలని ఆదేశించారు.కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు లాంటి వాటికి సంబంధించిన దరఖాస్తులు మూడు రోజుల్లోనే పూర్తి చేయాలని అదేవిధంగా సర్టిఫికెట్లకు ఒక రిజిస్టర్ నిర్వహిస్తూ దానిలో రోజుకి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో, వాటిలో ఎన్ని ఆమోదిస్తున్నారు, ఎన్ని తిరస్కరిస్తున్నారు రాయాలని సూచించారు.

గరిడేపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అటెండెన్స్ వివరాలు, ఏ ఎన్ సి, ఈ డి డి వివరాలు, సీజనల్ వ్యాధులు గురించి డాక్టర్ నరేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు గుర్తిస్తే అక్కడ శానిటేషన్ పనులు వెంటనే చేయాలని ఎంపీడీవోని ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ కవిత,ఎంపిడిఓ సరోజ,మెడికల్ అధికారి నరేష్, ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ తబ్రిద్, ఆర్ ఐలు ప్రవీణ్,రాంబాబు,ప్రధాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**పెన్ పహాడ్ ఆగస్టు 19,మన సాక్షి:**



పెన్ పహాడ్ మండల పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ నరసింహా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి , మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు తీరుతెన్నులు కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు,ప్రజలకు అందుబాటులో ఉండాలి, బాధితులకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు, నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు, గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ సీట్స్, రౌడీ సీడ్స్, సస్పెక్ట్ సీట్స్ ను, ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అన్నారు, బ్లా కొట్టు విధులు ,పెట్రో కార్ విధులు , ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకొని ,ప్రాథమికంగా బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు, కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు, జట్టుగా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్లే పోలీస్ అనుకున్న విజయాలను సాధించవచ్చు అని ఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్, ఎస్ బి సి ఐ రామారావు, ఆర్. ఎస్. ఐ . అశోక్, ఎస్ఐ కస్తాల గోపికృష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు..

# సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోటగిరి, ఆగష్టు 19,మన సాక్షి :**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సునీల్ అన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ హనుమాన్ ఆలయం వద్ద మంగళవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్నేరాలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుండి ఫోన్లు వస్తే ఓటీపీలు చెప్పకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపకరణాలతో బోధన సులభతరం

**కేతేపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



ఉపకరణాలతో బోధన సులభతరమవుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన టీఎల్ఎం (ఎఫ్ఎల్ఎన్) మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ నూతన విద్యా బోధన ద్వారా విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత భవిష్యత్తును ఏర్పరచుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి తరగతి గదిలో బోధించడానికి ఉపయోగపడే బోధనోపకరణాలను ప్రదర్శన చేయగా ఆయన తిలకించి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రాజేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చురుకుగా పాల్గొనాలి

**కేతేపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదిగి, ఐక్యతగా ఉండి, రాజకీయంగా చురుకుగా పాల్గొనాలని నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. కేతేపల్లి మండల ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ వరం అని అందరూ దానిని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కేతేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చందా రామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేతేపల్లి మండల ఆర్య సంఘం నూతన అధ్యక్షునిగా వెంపటి నాగరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా గుండా వినోద, యువజన సంఘం అధ్యక్షునిగా చందా నాగేశ్వరరావు, ఆయా కమిటీ ల సభ్యుల కార్యవర్గాలచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి జైని రాములు, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుండా నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి గుండా శరత్, నకిరేకల్ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు వీరవెల్లి రఘు, కేతేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్ లో మండపాల వివరాలు ఎంటర్ చేయాల్సిందే

**ఆర్మూర్,ఆగస్టు 19,మన సాక్షి:**



ఆర్మూర్ పట్టణం,నియోజకవర్గ గ్రామాల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాల వివరాలను పోలీసుల ఆన్లైన్ యాప్ లో నమోదు చేసుకోవాలని ఆర్మూర్ పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.గుండ్ల చెరువు వద్ద ప్రస్తుతం అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, పది అడుగుల లోపు వినాయక విగ్రహాలకే అక్కడి చెరువులో నిమజ్జనం అనుమతించబడుతుందని పోలీసులు తెలిపారు.పది అడుగులకు మించి ఉన్న విగ్రహాలను అక్కడికి తీసుకువస్తే ప్రమాదాల అవకాశమున్నందున వాటిని అనుమతించమని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాదు,ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రులను జరిపిద్దామని పోలీసు అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## మరో నలుగురికి గాయాలు

**చింతపల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిగా మరో నలుగురికి గాయాలైన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రామ్ నగర్ గ్రామ శివారులో వనం మైసమ్మ గుడి వద్ద మంగళవారం అర్ధరాత్రి డీసీఎం వ్యాను, ఆగి ఉన్న లారీని టీ కొట్టింది.(లారీ నెంబర్ టీ ఎస్ %శీ%7 యు ఎఫ్ 5903) నెంబర్ కలిగిన వాహనం ఎలాంటి హెచ్చరిక లైట్లు వేయకుండా నిర్లక్ష్యంగా రోడ్డు సమీపంలో పార్కు చేశారు.మల్లెపల్లి నుండి హైదరాబాదు వైపు వెళు న్న డీసీఎం వాహనం నెంబర్ గల (టీఎస్ 12 యు సి 5095) కొండమల్లేపల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న డి సీ ఎం వాహనం లో ఖాదర్ కురేసి 65 సంవత్సరాలు, అతని స్నేహితుడు మహమ్మద్ ఖజా మొయినుద్దీన్ ( 56 ) సంవత్సరాల తమ పనులు ముగించుకొని, తోటి మిత్రులైన షేక్ హుస్సేన్, షేక్ నజీర్, మొహమ్మద్ ఖలీమ్, షేక్ వాజీదులతో కలిసి మల్లెపల్లి నుండి హైదరాబాద్ కు బయలుదేరారు.డిసిఎం వాహనంలో ఎక్కారు.అర్ధరాత్రి సమయంలో మల్లెపల్లి నుండి హైదరాబాద్ వెళు తున్న డీసీఎం వాహనం రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ వనం మైసమ్మ గుడి సమీపంలో రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక సిగ్నల్స్ లేకుండా ఆపి ఉన్న లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది.దీంతో డీసీఎం వానలో ప్రయాణిస్తున్న అబ్దుల్ ఖాదర్ ఖురేషి, కాజామొయినుద్దీన్ ల కు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మధ్యలోనే ఖాదర్ కురేసి 65 సంవత్సరాలు మృతి చెందాడు. డి సిం వాహనం డ్రైవర్ తో పాటు మరో నలుగురికి గాయాలు అయ్యాయి. మృతుని కుమారుడు అబ్దుల్ మహమ్మద్ కురేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ చెక్కులు పంపిణీ

**ధర్మారం,ఆగస్టు, 19 ,మన సాక్షి:**



ధర్మారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు రూ.41,63,500 లక్షల విలువగల 121 సీఎంఆర్ఎఫ్,చెక్కులను,23,02668 విలువ గల,23 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తోంది. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నాం. అలాగే మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. అని అన్నారు.అలాగే రైతుల కోసం రైతు బంధు అమలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇదిఎంతో ఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేస్తూ రైతుల భాద్యతను తగ్గించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, కొడారి హనుమయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అధికారులు, ఇన్చార్జి తాసిల్దార్ ఉదయ్ కుమార్ , ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి, స్థానిక ఎస్సై , ఎం ప్రవీణ్ కుమార్, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన

**గోదావరిఖని,ఆగష్టు 19,మన సాక్షి:**



వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రశాంత్ నగర్ లోని ప్రజా మరుగు దొడ్ల ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు, ఫైవ్ ఇంక్ లైన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై పై అవగాహన కల్పించారు . పారిశుధ్యం పై మరింత అవగాహన పెంపొందిఓ చడానికి వాల్ పెయింటింగ్స్ చిత్రించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు , జవాన్లు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలన

## ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్, ఆగస్టు 19, మన సాక్షి :**

నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. నీలి పద్మమ్మ అనే లబ్ధిదారురాలికి బేస్మెంట్ లెవెల్ పూర్తయ్యాక మంజూరైన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధిదారురాలికి ఎమ్మెల్యే అందజేశారు. జాజాపూర్ గ్రామంలో 14 ఇళ్లకు బేస్మెంట్ డబ్బులు విడుదల చేయబడ్డాయి ఆమె తెలిపారు. మిగతా లబ్ధిదారులు కూడా త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుంటే డబ్బులు విడుదల అవుతాయని తెలిపారు. అంతకు ముందు జాజాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శనను ఎమ్మెల్యే సందర్శించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు అయిన మధ్యాహ్న భోజన వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, మధ్యాహ్న భోజన సమన్వయకర్త యాదయ్య శెట్టి, భాను ప్రకాష్, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో కృష్ణవేణి విద్యార్థి ప్రతిభ

**గోదావరిఖని టౌన్,ఆగష్టు 19,మన సాక్షి:**



ఇండో - నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచి పథకం సాధించాడు. హైదరాబాద్ లో జరిగిన ఇండో -నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 పోటీల్లో%అ% స్థానిక అడ్డగుంటపల్లిలో గల కృష్ణవేణి పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న డి.సాయి రోషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన సాయి రోషన్ ను పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ, కోచ్ చందు ఉపాధ్యాయులు అభినందించారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత

## భారీగా మోహరించిన పోలీసులు

**గోదావరిఖని,ఆగష్టు 19,మన సాక్షి:**



నగర ప్రధాన చౌరస్తాలోని రామగుండం నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా 39 గుంటల స్థలంలో ఉన్న వివాదాస్పద భవనాలుగా పేర్కొంటూ మంగళవారం సాయంత్రం రామగుండం నగరపాలక సంస్థ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. ఆపరేషన్ పోచమ్మ మైదాన్ లో భాగంగా గతంలోనే పలు దుకాణాలను నగరపాలక సంస్థ, సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో కూల్చివేశారు. మిగతా భవనాలు కోర్టు పరిధిలో ఉండడంతో అక్కడితో ఆగిపోయారు. మంగళవారం సాయంత్రం మళ్లీ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అన్ని భవనాలను కూల్చివేత చర్యలు చేపట్టారు. దుకాణాలలో ఉన్న వ్యాపారులు అడ్డుకునే ప్రయత్నం చేయగా గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు భారీగా మోహరించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. దుకాణాలలో ఉన్న సామాగ్రిని సంబంధిత వ్యాపారులు బయటకు తీసుకు వెళుతుండగానే మరోవైపు జెసిబి లతో భవనాలను కూల్చి వేశారు. సుమారు 20 కి పైచిలుకు భవనాలను కూల్చివేసేందుకు రంగంలోకి దిగారు. ఈ కూల్చివేతలు బుధవారం ఉదయం వరకు కూడా కొనసాగే అవకాశం ఉంది.

# కేటీఆర్ ఆత్మీయసభను విజయవంతం చేద్దాం

**శేరిలింగంపల్లి 19 ఆగష్టు మన సాక్షి**




శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు లు అన్నారు. మంగళవారం మియాపూర్ లోని అతిధి బాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల త్యాగం, కష్టపాటు, అంకితభావమే పార్టీకి బలం. ఈ ఆత్మీయ సమ్మేళన సభ ద్వారా ప్రతి కార్యకర్తకు పార్టీ భవిష్యత్తుపై స్పష్టత లభించనుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగేందుకు ఇది ఒక వేదిక కానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్ ,వాలా హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నవరాత్రులు, ప్రశాంతంగా జరుపుకోవాలి.



**శేరిలింగంపల్లి 19ఆగష్టు మన సాక్షి**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయకూడదని, ట్రాఫిక్ సజావుగా సాగేందుకు కృషి చేయాలని అన్నారు. డీజేలతో భారీ ఎత్తున శబ్ద కాలుష్యానికి పాల్పడవద్దని సూచించారు. గణేష్ మండపాల సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు అవసరమైతే పోలీసులకు సహకరించాలని
అన్నారు. గణేష్ మండపాల వద్ద క్రమ శిక్షణ పాటించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మండపాల వద్ద విద్యుదాఘాతానికి తావు లేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ రక్షణ ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు 120 మంది వరకు పాల్గొన్నారని పోలీసులు తెలిపారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సంచలన నిర్ణయం..

**విశాఖ:** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేయగా, తాజాగా 44 విభాగాల ప్రైవేటీకరణకు యాజమాన్యం టెండర్లు పిలిచింది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, కోకోవెన్, సింటర్ ప్లాంట్‌తో పాటు బ్లాస్ట్ ఫర్నేస్, వైర్ రాడ్ మిల్లు వంటి కీలక విభాగాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీనిపై ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వరకు టెండర్ దాఖలుకు గడువు ఉంది.



విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలను ప్రైవేటుపరం చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. దీంతో ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటికే రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్‌పీ), కోకోవెన్, సింటర్ ప్లాంట్ వంటి విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. థర్మల్ పవర్ ప్లాంటును కూడా ప్రైవేటుపరం చేయడానికి టెండర్ పిలిచారు. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) కోరుతూ ప్రకటన విడుదల చేశారు. తాజాగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఏకంగా 44 విభాగాల ప్రైవేటీకరణకు టెండర్లు పిలిచింది. దీనికోసం ఈవోఐ జారీ చేసింది. టెండర్ దాఖలు చేయడానికి సెప్టెంబరు 9 వరకు గడువు ఉంది.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఈవోఐలు జారీ చేయడం ఒక మార్గం అని అంటున్నారు కార్మిక సంఘాల నేతలు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ ప్రైవేటీకరణ కోసమే అన్నట్లుగా ఉందని.. పర్మినెంట్ సిబ్బందిని నియమించి, వారితో ప్లాంట్‌ను నడిపించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈవోఐలను యాజమాన్యం ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మెయింట`నెన్స్ పనుల కోసం ప్రైవేట్ టెండర్లు పిలిచేవారని.. ఇప్పుడు ముఖ్యమైన పనులను కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు విడుదల చేశారన్నారు. ప్రభుత్వం ప్యాకేజీ ఇచ్చామని చెబుతోందని.. కానీ ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేయకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదంటున్నారు.

తెలంగాణలోని మాధారం గనులతో పాటు ఉక్కు కర్మాగారంలోని కొన్ని విభాగాలు జాబితాలో చేరాయి. బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2, 3లోని కొన్ని సెక్షన్లు, సీపీపీ, వైర్ రాడ్ మిల్ (డబ్ల్యూఆర్ఎం) వంటి విభాగాలు ఇందులో ఉన్నాయి. అలాగే ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఈఎండీ), రోలింగ్ మిల్, మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. సెంట్రల్ మిషన్ షాప్ (సీఎంఎస్), ఇంజినీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ (ఈఎస్ అండ్ ఎఫ్) విభాగం కూడా ఉన్నాయి. స్టీల్‌మెన్ షాప్ (ఎస్ఎంఎస్), రీఫ్యాక్టరీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ (ఆర్ఈడీ), క్రేన్స్ వంటి విభాగాలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి.

# శంకర్‌పల్లికి రానున్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు..!

**శంకర్‌పల్లి,ఆగస్టు 19,మన సాక్షి:**



నేడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా శంకర్‌పల్లికి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు రానున్నారని జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ తెలిపారు. ఆరోగ్య సంకల్ప కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో జరగనున్నదని, విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్లను అందజేయనున్నారని పేర్కొన్నారు. మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శ్రీజ్యోతిభీమ్ భరత్ కోరారు.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్..



**ఏపీ:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. రుస్తుం మైనింగ్ కేసులో కాకాణికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ 8 కేసులలో ఆయనకు బెయిల్ వచ్చింది. దీంతో ఆగస్ట్ 18న జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి భారీ ఊరట లభించింది. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మైకా మైనింగ్ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం ఎనిమిది కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరైనట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో గత 85రోజులుగా జైల్లో ఉన్న ఆయన.. మంగళవారం జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, రూల్స్‌కు వ్యతిరేకంగా పేలుడు పదార్థాల వాడకం, గిరిజనులను బెదిరించారనే ఆరోపణలపై మే నెలలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్నారు.

కాకాణిపై నమోదైన పలు కేసులలో ఇప్పటికే బెయిల్ మంజూరు కాగా.. తాజాగా రుస్తుం మైనింగ్ కేసులోనూ ఊరట లభించింది. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో అక్రమ మైనింగ్ జరిగిందనే ఆరోపణలపై 2025 ఫిబ్రవరిలో మైనింగ్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పొదలకూరు పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మీద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ4గా చేర్చారు. తాజాగా ఈ కేసులో ఆయనకు బెయిల్ రావటంతో జైలు నుంచి విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతున్నారనే కారణంతోనే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వైసీపీ నేతలు మండిపడుతు న్నారు. కాకాణిపై తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. తాజాగా హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో వైసీపీ కార్యకర్త లు, కాకాణి మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 85 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వస్తారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నాయి నెల్లూరు వైసీపీ శ్రేణులు.

# దర్శనం కోసం భక్తుల పరుగులు..

**తిరుమల:** వరుస సెలవుల కారణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండిపోయింది. సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. అయితే, కొందరు ఆగస్టు 16న భక్తులు పరుగులు తీస్తున్నారంటూ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. దీనిపై స్పందించిన ఫ్యాక్ట్ చెక్ టీమ్ అది ఫేక్ వీడియో అని తేల్చింది. భక్తులు క్యూ లైన్లలో సాఫీగా వెళ్తున్నారని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

తిరుమలలో భక్తుల రద్దీ కనిపిస్తోంది.. వీకెండ్‌తో పాటుగా వరుసగా మూడు రోజుల పాటూ సెలవులు రావడంతో కొండపై రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండి కృష్ణ తేజ గెస్ట్‌హౌస్ వరకు క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. టోకేన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోందని చెబుతున్నారు. రూ. 300 దర్శనానికి 3-4 గంటల సమయం.. సర్వ దర్శనం టోకెన్ పొందిన భక్తులకు 4-6 గంటల సమయం పడుతుంది. ఆదివారం శ్రీవారిని 86,364 మంది భక్తులు దర్శించుకున్నారు.. 30,712 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.46 కోట్లు వచ్చిది. తిరుమలలో భక్తుల రద్దీపై ఓ వీడియో వైరల్ అయ్యింది.. ‘ తిరుమలలో భక్తులు పరుగులు .. శనివారం ఉదయం (ఆగస్టు 16న) నుంచి క్యూ లైన్లలో ఉన్న భక్తులు.. టీటీడీ తికమక ప్రకటనతో దర్శనానికి రోడ్డుపై భక్తులు పరుగులు.. తొక్కిసలాట లాంటి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు నారా చంద్రబాబు నాయుడు?’ అంటూ కొందరు ఓ వీడియోను ట్వీట్ చేయడంతో వైరల్ అయ్యింది. తిరుమలలో వీడియో వైరల్ కావంతో ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. ఈ వీడియోకు సంబంధించి ఏం జరిగిందో వివరణ ఇచ్చింది.. తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

‘ఆగస్టు 16వ తేదీ శనివారం ఉదయం తిరుమలలో భక్తులు పరుగులు తీసారని... టీటీడీ చేసిన తికమక ప్రకటనే దానికి కారణమని... తొక్కిసలాట జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తూ ఒక ఫేక్ వీడియో పెట్టి కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అది కేవలం ఫేక్ వీడియో. వరుస సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీటీడీ కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఫలితంగా ఎక్కడా భక్తులు గందరగోళానికి గురి కావడం కానీ, పరుగులు పెట్టడం కానీ జరగలేదు. ఆగస్టు 16 వ తేదీ నాటి వాస్తవ వీడియో చూసిన వారెవరికైనా అక్కడ భక్తులెవరూ ప్రమాదకరంగా పరుగులు పెట్టలేదని.. క్యూ లైన్లలో సాఫీగా వెళ్ళి దర్శనం చేసుకున్నారని అర్థం అవుతుంది. తిరుమల విషయంలో కొందరు కావాలనే ఇటువంటి ఫేక్ ప్రచారాలకు దిగుతూ, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ.. వారి మనోభా వాలను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారు. స్వామి పై నమ్మకం లేని కొందరు చేస్తున్న కుట్ర ఇది. అటువంటి వారిని ప్రభుత్వం ఉపేక్షించదు. చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటుంది’ అని ఫ్యాక్ట్ చెక్ టీమ్ హెచ్చరించింది. మొత్తం మీద తిరుమలలో వీడియోపై ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది.

# కేజీబీవీ ప్రిన్సిపల్ వ్యవహారంలో మరో ట్విస్ట్..

**కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ఉద్దేశించి టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో నెగిటివ్ పోస్టులు పెట్టడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నం**



**ఆమదాలవలస:** టీడీపీ ఎమ్మెల్యే, ఆమదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్ మీద ఆరోపణలు చేసిన కేజీబీవీ ప్రిన్సిపల్ వ్యవహారం మరో మలుపు తీసుకుంది. కేజీబీవీ ప్రిన్సిపల్ ఆత్మహత్యకు యత్నించారనే ప్రచారం జరుగుతోంది. ఆస్పత్రిలో బెడ్ మీద చికిత్స పొందుతున్న ఫోటోను వైసీపీ షేర్ చేసింది. టీడీపీ తనపై చేస్తున్న నెగటివ్ ట్రోలింగ్ తట్టుకోలేక ఆమె ఆత్మహత్యకు యత్నించారంటూ వైసీపీ ఆరోపిస్తోంది. అయితే టీడీపీ శ్రేణులు దీనికి కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు అమెరికా పర్యటన లో ఉన్న కూన రవికుమార్.. అమెరికా నుంచి రాగానే ఈ ఘటనపై అన్ని వివరాలు వెల్లడిస్తానని చెప్పారు.

ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కూన రవికుమార్ మీద కేజీబీవీ ప్రిన్సిపల్ చేసిన ఆరోపణలు సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం మరో మలుపు తీసుకుంది. ఎమ్మెల్యే కూన రవికుమార్ తనను వేధిస్తున్నారంటూ గత మూడు నాలుగు రోజులుగా ఆరోపణలు చేస్తున్న కేజీబీవీ ప్రిన్సిపల్ ఆత్మహత్యకు యత్నించినట్లు వార్తలు వస్తున్నాయి. కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ఉద్దేశించి టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో నెగిటివ్ పోస్టులు పెట్టడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. మరోవైపు ఎమ్మెల్యే కూన రవికుమార్ మీటింగ్‌లంటూ రాత్రి 11 వరకూ ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే. ప్రశ్నించినందుకు అవినీతి ఆరోపణలు చేసి బదిలీ చేశారని కేజీబీవీ ప్రిన్సిపల్ ఆరోపిస్తున్నారు.

మరోవైపు సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు చేస్తున్న ఆరోపణలకు, టీడీపీ శ్రేణులు కౌంటరిస్తు న్నాయి. కూన రవికుమార్ తాత స్వాతంత్ర్య సమరయోధులని.. వాళ్ళ కుటుంబం వందేళ్ల నుంచి ప్రజా జీవితంలో ఉందని చెప్తున్నారు. ఎంతో మంది కార్యకర్తలని ఇంటికి పిలిచి వాళ్ళకి ఒక మార్గం చూపే వ్యక్తి కూన రవికుమార్ అని.. అలా లబ్ధి పొందిన వారు ఎంతోమంది ఉన్నారని చెప్తున్నారు. అలాంటి ఎమ్మెల్యే ముగ్గురు ప్రిన్సిపాల్స్‌తో కాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడితే.. దాన్ని ఒక బూతులా చూపించి.. మహిళకు కాల్ చేసి వేధించారంటూ వైసీపీ ప్రచారం చేస్తోందని మండిపడుతున్నారు. రాత్రి 8:28 సమయంలో మాట్లాడితే.. అర్ధరాత్రి తర్వాత కాల్స్‌తో వేధించారు అంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలపై ఆమదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించారు. కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకే ప్రిన్సిపల్ తన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ ఆరోపణలు అన్నీ అవాస్తవాలని.. తాను అమెరికా పర్యటన నుంచి రాగానే అన్ని వివరాలను వెల్లడిస్తానని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చెప్తున్నారు. అడ్మిషన్లకు అక్రమంగా నగదు వసూలు, నిత్యావసర వస్తువుల దారి మళ్లింపు వంటి అంశాలపై కేజీబీవీ ప్రిన్సిపల్‌ను ప్రశ్నించానని.. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆమె తనపై తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం గురించి ముగ్గురు ప్రిన్సిపల్స్‌తో ఒకే సారి తాను వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించానని.. అయితే ఒక్కరికే చేసి వేధించినట్లు ఆరోపణలు చేస్తున్నారని కూన రవికుమార్ చెప్తున్నారు.

# ఉచిత బస్సు ఆ మహిళలకు వర్తించదు..



**ఏపీ:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం.. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు మండలాల మహిళలకు అందడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం వర్తించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల నుంచి భద్రాచలం వెళ్లే బస్సులను అంతర్రాష్ట్ర సర్వీసులుగా పరిగణించడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలవుతుండగా.. ‘స్త్రీ శక్తి’ పథకం నాలుగు మండలాల్లో మాత్రం అమలు కావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొన్ని మండలాల్లో అమలు కావడం లేదు. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల మహిళలకు ఈ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందుబాటు లో లేదు. ఈ మండలాలు రాష్ట్ర సరిహద్దుల్లో ఉండటమే దీనికి కారణం. ఈ మండలాలకు ఆర్టీసీ బస్సులు తెలంగాణలోని భద్రాచలం వరకు తిరుగుతున్నాయి. అధికారులు వీటిని అంతర్రాష్ట్ర సర్వీసులుగా చూపిస్తున్నారు.. దీనివల్ల ఈ నాలుగు మండలాల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలగానే మిగిలిపోయింది.

ఏపీ నుంచి ఆర్టీసీ బస్సులు కొన్ని తెలంగాణలోని భద్రాచలం వరకు వెళతాయి. కొన్ని బస్సులు ప్రయాణించే మార్గాల్లో రెండు కిలోమీటర్లు ప్రయాణిస్తే భద్రాచలం వస్తుంది.. అయితే తమకు ఏపీలోని చివరి స్టాప్ వరకైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అని మహిళలు కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి.. తమకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అంటున్నారు. ఈ నాలుగు మండలాల వారికి ఈ ఇబ్బంది ఎదురవుతోందంటున్నారు. భద్రాచలం నుండి విలీన మండలాలకు వెళ్లే బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై స్పష్టత కోరుతున్నారు. నెల్లిపాక వరకు టికెట్ కొని, అక్కడి నుండి ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలని మహిళలు అభ్యర్థిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం, రాజోలు, గోకవరం డిపోల నుండి భద్రాచలం వెళ్లే బస్సుల్లోనూ నెల్లిపాక వరకు ఉచిత ప్రయాణం కల్పించాలని కోరుతున్నారు. ఏపీ నుంచి తెలంగాణలోని భద్రాచలానికి బస్సులు నడుస్తున్నాయి. విజయవాడ, గన్నవరం, కాకినాడ, గోకవరం, రాజమహేంద్రవరం, రాజోలు డిపోల నుండి బస్సులు ప్రతిరోజు భద్రాచలం వెళ్తాయి. వీఆర్‌పురం నుండి కూనవరం మీదుగా పల్లెవెలుగు బస్సులు షటిల్ సర్వీసులుగా నడుస్తున్నాయి. ఏపీలో మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం ఉంది.. ప్రభుత్వ గుర్తింపు కార్డు (రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు వంటివి) చూపిస్తే చాలు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ “స్త్రీ శక్తి” పథకం ద్వారా దాదాపు 2.62 కోట్ల మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ. 1,942 కోట్లు భారం పడుతుంది. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని వర్తిస్తుంది. అయితే అంతర్రాష్ట్ర బస్సులకు మాత్రం కండిషన్స్ అప్లై అంటున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

### ప్రభుత్వం సరఫరా చేసే మందుల పై అవగాహన కల్పించాలి

### ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్,ఆగస్టు 19,మన సాక్షి :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. చాలామంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలని అన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్ సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్లకు సన్మానం

**కరీంనగర్ ఆగస్టు 19,మన సాక్షి :-**



186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫోటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్రలేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని,అవే మన ్ఞాపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు,సంపద దోచుకుంటున్న పాలకులు..!

### ఎడమ కాల్వకు పూర్తి స్థాయిలో నీరు అందించాలి

### యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ,ఆగస్టు 19, మన సాక్షి:**

దేశంలో ఉన్న సంపద కొలగొట్టేందుకు కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని తమ శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్ల చేతిలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తు న్నాయని దీనివల్ల విద్యా వైద్యం రాజకీయం కార్పొరేటీకరణ అయిపోయిందని ధ్వజమెత్తారు. దేశ ప్రజలకు చెందాల్సిన సంపద ఇష్టం వచ్చినట్టుగా దోపి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికోసం రాజకీయ పార్టీలు అధికారం కోసం పాకలాడుతున్నాయని అధికారం కోసం దేనికైనా దిగజారిపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్ను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సమస్యలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోమిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలువ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలుకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి,

బావాండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వర రావు నాయక్, రామారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ఆర్మూర్,ఆగస్టు 19,మన సాక్షి:**

ఆలూర్ మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బీజేపీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టారు. లబ్ధిదారులు తమ స్వంత గృహ నిర్మాణ పనులు మొదలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ఈ ఇందిరమ్మ ఇండ్ల కొరకు కృషి చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుర్మే చిరంజీవి,బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొత్తూరు గిరీష్,ఓ బి సి మండల అధ్యక్షుడు నాడిశరం మల్లయ్య,ఉపాధ్యక్షుడు డాక్టర్ అరుణ్, బాత్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, సుభాష్, గంజి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మెనూ పాటించాలి..!

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ఆగస్టు 19,మన సాక్షి :**



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం చింతకుంట పరిధి శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తిరుగుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్నం భోజనం, బోధన మెటీరియల్, రీడింగ్ కార్నర్ ను పరిశీలించారు. పాఠశాలలో టీవీ పని చేస్తుందా..ఉపాధ్యాయులు ఏం చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదనపు తరగతి గదుల కోసం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.వారి వెంట ఎంఈఓ ఆనందం, హెచ్ఎం గౌస్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# తెగిపోయిన పంట కాలువ..జిల్లా కలెక్టర్ పరిశీలన

**శివంపేట,ఆగస్టు 19,మన సాక్షి:**



శివంపేట మండలంలోని పోతుల్లా బోకు కూడా. ఉసిరిక పల్లి గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి భారీ వర్షాలగాను తెగిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మంగళవారం ప్రత్యేకంగా పరిశీలించి ఏ విధంగా అంచనా ఎంత అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు. వెంటనే నిర్మాణ పనులు చేపటట్టు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ఆదేశించారు. అదేవిధంగా గుండ్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న పబ్బన కుంట కాల్వ పూర్తిగా తెగిపోవడంతో వ్యవసాయ పంట పొలాలు నీరు చేరి పంట పొలాలకు నష్టం జరిగింది ప్రత్యేకంగా పంటపొలాలను పరిశీలించి వివరాలను వాడికి తెలుసుకున్నారు ఇరిగేషన్ శాఖ అధికారులకు నిర్మాణ పనులు వెంటనే చేపట్టే చూడాలని కూడా ఆదేశించారు. గుండ్లపల్లి బీటీ రోడ్ పై కోట్లాది రూపాయలు వేచించి రోడ్లు నిర్మాణం చేస్తుంటే రోడ్లు కేజీలతో చెడిపోవడంతో నష్టం జరుగుతుందని ఇంతకు ముందు జరగకుండా చూడాలని అధికారులకు రైతులకు ప్రజలకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహు రాజు సూచించారు. రోడ్ల నిర్మాణాలు నాణ్యతగా ఉండేటట్లు చూడాలని నువ్వు ఏం చేస్తున్నావని పంచాయతీ ఎయ్యి భాస్కరరావు పై మండిపడ్డారు. ఇంక ముందు అటువంటి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ ఏ ఈ భాస్కరరావును ఆదేశించారు.

ఆయన వెంట ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ కమలాద్రి ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. ఏవో లావణ్య ఎంపీఓ తిరుపతిరెడ్డి. ఏఈఓ. వినతి. రైతు సంఘాల జిల్లా అధ్యక్షులు మైసయ్య యాదవ్. అధికారులు సిబ్బంది ఉన్నారు

# లక్ష్మిగూడ,హౌసింగ్ బోర్డ్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

**రాజేంద్రనగర్ ఆగస్టు 19,మన సాక్షి :**



మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ, హౌసింగ్ బోర్డ్ మల్లన్న దేవాలయాల పరిసర ప్రాంతాల్లో నూతన భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ , సీసీ రోడ్డుల పనుల కొరకై డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ ఎం సి, హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. బస్తి లలో వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్, వీలు అయిన తొందరగా మరమత్తులు, చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.. వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు పనులకు నూతన ఎస్టిమేషన్లు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలపడం జరిగింది ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తివాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా

ఉంటారని కార్పొరేటర్ గారు బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూ ఎస్ మేనేజర్ ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ వినయ్ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, అడికే మారయ్య సాయి రెడ్డి, అడికే పద్మనాభం రఘునాథ్ మన్మోహన్ రెడ్డి జె. ప్రవీణ్ కుమార్,సురేష్ శ్రీకాంత్ రెడ్డి అడికే శివ కిట్టు, హరి చంద్ర, రాజు భాయ్, శంకర్ రెడ్డి అడికే మల్లేష్, ఎం. అశోక్, ప్రభాకర్, బస్తి వాసులు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరంభమైన 54వ జాతీయ క్రీడోత్సవాలు

**మల్కాజిగిరి జిల్లా,ఆగస్టు 19, మన సాక్షి:**




సికింద్రాబాద్ బోలారం పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ లోని ఈనెల19 నుండి 23 వ వరకు 14 నుండి 19 వయస్సులోపు బాలికల) 54వ జాతీయ క్రీడోత్సవాలు, ఆర్చరీ, విలువిద్యలు మంగళవారం చాలా ఘనంగా ప్రారంభించారు.ఇందులో భాగంగా పి.ఎమ్.శ్రీ కేంద్రీయవిద్యాలయ, బోలారంలో ఆవాస వ్యవస్థ కల్పించబడినది. ఈ కార్యక్రమంలో 20 రీజియన్లు నుండి 150 విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా భూషణ్(కమాండెంట్), విద్యాలయ చైర్మన్ 1 ఇఎంఇ సెంటర్ బ్రిగేడియర్ ప్రశాంత్, నామినీ చైర్మన్ కల్నల్ ఉదయ్ వర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ప్రిన్సిపాల్ వీణా అనిల్ కుమార్ రోటే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వలన సర్వాంగీన వికాసం జరుగునని, ఆర్చరీలో మరో దీపికా కుమారి రావాలని విద్యార్థినులను ఆశీర్వాదించారు.ఈ క్రీడల నిర్వహణ ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ముగింపు సందర్భంగా హెచ్.ఎం అనితా హేమంత్ అతిథులకు ధన్యవాదాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేరు మార్పిడికి లంచం.. ఏసీబీకి చిక్కిన తహసిల్దార్,సర్వేయర్..!

**ఆమనగల్లు,ఆగస్టు 19,మన సాక్షి:**



అవినీతి నిరోధక శాఖ అధికారులు తహసీల్దార్లను లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్న వార్తలు తరచుగా వస్తున్నాయి.ఒక రైతు నుంచి లంచం తీసుకుంటున్న ఆమనగల్లు తహసీల్దార్ లలిత సర్వేయర్ కోట రవి ఏసీబీ అధికారుల వలలో చిక్కు కున్నారు.రైతు భూమి మార్పిడి పూర్తి చేసి నందుకు బాధితుడి అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై మార్పిడి చేయడానికి ఆమనగల్లు మండల తహసీల్దార్ లలిత సర్వేయర్ కోట రవి కి ఫిర్యాదుదారుడి నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు. గత నెల 29న ఫిర్యాదుదారుడునుండి తహసీల్దార్ లలిత రూ. 50 వేలు తీసుకున్నట్లు మరో 50,000 వేల రూపాయలు డిమాండ్ చేయడం అదే విధంగా సర్వేయర్ కోట రవి రూ 50 వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ అధికారులు కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో తహసీల్దార్ సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

# నానో యూరియా పై అవగాహన

**తుర్కపల్లి ,ఆగస్టు 19 మన సాక్షి:**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి రైతు వేదిక లో గొల్లగూడెం, పల్లె పహాడ్ గ్రామాల్లో నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ లు మాట్లాడుతూ నానో యూరియా 500 %ఎశ్రీ% ఒక ఎకరాకు పై బాటుగా వేసుకోవాలని తెలిపారు .నానో యూరియా వాడకం ద్వారా రసాయన ఎరువులు వాడడం తగ్గించి రైతులకు ఆదాయం పెంచుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని,అధిక దిగుబడి పొందుటకు తోడ్పడుతుందని అన్నారు. నానో యూరియాలతో నిల్వ ,రవాణా చేయటం కూడా సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జెస్సి ,తిరుమలరావు, దివ్య, రాకేష్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, భగవంత్ ,ఇస్తారి, ఎరుకల స్వామి, తదితరులు పాల్గొన్నారు..

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.